తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనిల్

కుభీర్, మే21 : గత రెండు రోజులుగా కురుస్తున్న బలమైన గాలులతో కూడిన వర్షానికి కొనుగోలు కేంద్రాలతో పాటు రైతుల కల్లాలపై తడిసిన ధాన్యం, జొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నీల అనిల్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికొచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తరలించి అక్కడ కొనుగోళ్లలో జాప్యంతో ఉత్పత్తులు వర్షాలకు తడిసిపోయి రైతులు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం, జొన్నలను వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో పార్టీ అధ్వర్యంలో రైతుల తరపున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

బజార్‌హత్నూర్ : నీటిని తొలగిస్తున్న రైతులు

నిర్మల్: కురుస్తున్న వర్షం

దిలావర్‌పూర్ : తడిసిన ధాన్యాన్ని చూస్తున్న రైతు

అకాల వర్షం.. అపార నష్టం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- పలుచోట్ల రాలిన మామిడి, నేలకొరిగిన వరి
- నేల కూలిన విద్యుత్ స్తంభాలు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. పలుచోట్ల మామిడికాయలు రాలిపోగా, వరి నేలకొరిగింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిముద్ద అయింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ముఖ్యంగా ఖానాపూర్, కడెం, లక్ష్మణచాంద, నిర్మల్, సోన్, సారంగాపూర్, కుంటాల, దిలావర్‌పూర్, బజార్‌హత్నూర్, ఖానాపూర్ రూరల్, తాంసి(భీంపూర్), భీంపూర్, నార్నూర్, భైంసా, ఖానాపూర్ టౌన్, ఉట్నూర్ రూరల్ తదితర మండలాల్లో భారీ వర్షం కురిసింది. నిర్మల్ మండలంలోని తాంశ, కౌట్ల (కే), ముజ్గి తదితర గ్రామాల్లో రోడ్ల పక్కన ఆరబోసిన వడ్లు పూర్తిగా తడిసిపోయి కొట్టుకుపోయాయి. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. పలు చోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇంటి పైకప్పులు గాలిదుమారానికి లేచిపోయాయి. ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు బాధితులు, రైతులు కోరారు.

- నమస్తే నెట్‌వర్క్

ఖానాపూర్ టౌన్ : రోడ్డుపై పారుతున్న వరద

ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా సిరికొండ

ఇచ్చోడ(సిరికొండ), మే 21 : సిరికొండ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సేవలపై సానుకూల స్పందన, సిటిజన్ ఫీడ్ బ్యాక్ లభించినందుకు ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా గుర్తింపు లభించింది. బుధవారం హైదరాబాద్‌లో డీజీపీ కార్యాలయంలో సిరికొండ ఎస్సై శివరాంకు డీజీపీ చేతుల మీదుగా రూ.5 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

పారదర్శకంగా పోలీసుల బదిలీలు

నిర్మల్ అర్బన్, మే 21 : జిల్లాలోని భైంసా, నిర్మల్ సబ్ డివిజన్ పరిధిలో పోలీస్‌శాఖలో విధులు నిర్వర్తిస్తున్న పలువురిని బదిలీ చేసినట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న పోలీస్ బదిలీల ప్రక్రియ బుధవారం నాటితో ముగిసిందని ఈ బదిలీల్లో 66 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 29 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 6 గురు ఏఎస్సైలకు పారదర్శక పద్ధతిలో బదిలీ జరిగిందని ఈ ప్రక్రియపై పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ సంక్షేమానికి కృషి చేయాలి

నిర్మల్ అర్బన్, మే 21 : ఆర్టీసీ సంక్షేమానికి సిబ్బంది కృషి చేయాలని ఇన్‌చార్జ్ ఆర్ఎం ప్రణీత్, డిప్యూటీ ఆర్ఎంవో శ్రీహర్ష బుధవారం నిర్మల్ డీపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీపోకు వచ్చిన వారిని డీఎం పండరి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను తనిఖీ చేశారు. ఆర్టీసీ సిబ్బంది పనితీరును పరిశీలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, KARAWADIA KISHOR KUMAR S/o. AMRUTHLAL PATEL R/o. H.No.4-2-345/1,Ranisatiji colony, Adilabad is hereby declare that, hence forth be known as **"KALAVADIYA KISHOR KUMAR"** as per my all Identification proofs. Hence declare.

CHANGE OF NAME

I, KARAWADIA REKHA PATEL W/o. KISHOR KUMAR, R/o. H.No.4-2-345/1,Ranisatiji colony, Adilabad is here by declare that, hence forth be known as **"KALAVADIYA REKHA"** as per my all Identification proofs. Hence declare.

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336372-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సారస్వత పరిషత్ పురస్కారానికి ఉదారి కవితా సంపుటి ఎంపిక

డా.నారాయణ

ఎదులాపురం, మే 21 : ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ ఉదారి నారాయణ రచించిన.. మళ్లీ మనిషి లోకి.. కవితా సంపుటి తెలంగాణ సారస్వత పరిషత్ 2025 సంవత్సరం ఉత్తమ కవితా సంపుటిగా ఎంపికయింది. తెలుగు రాష్ట్రాలు సహా ఇతర దేశాలలోని తెలుగు కవుల నుంచి వచన కవితా విభాగం లో 48 సంపుటాలు పోటీకి రాగా అందులో ఉదారి సంపుటి మేటిగా నిలిచింది. ఈ విషయాన్ని పరిషత్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్లూరి శివారెడ్డి, డాక్టర్ చెన్నయ్యలు వెల్లడించారు. త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ఎంపికైన రచయితలు, కవులకు రూ.20 వేల చొప్పున నగదు పురస్కారం, జ్ఞాపికలు అందజేస్తామని వివరించారు. కాగా ఉదారి కవితా సంపుటి రాష్ట్రస్థాయిలో మొదటి వరుసలో నిలువడంపై కవులు, రచయితలు హర్షం వ్యక్తంజేశారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

ఎదులాపురం,మే 21 : జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్, శివాజీ చౌక్, గాంధీక్‌లో ఆక్రమణ తొలగింపు ప్రక్రియ కొనసాగుతుంది. బుధవారం రెండవ రోజు పుట్పాత్‌పై దుకాణాల వారు ఏర్పాటు చేసిన సామాగ్రిని డీఎస్పీ జీవన్ రెడ్డితో కలిసి మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు ఆధ్వర్యంలో తొలగించారు. తొపుడు బండ్లు, వీధి వ్యాపారులు తొలగించిన స్థలంలో ఎవరైన దుకాణాలు పెట్టితే చర్యలు తప్పవని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఆయా కూడళ్లలో ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్ సూచనలు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషన్ సీవీఎన్ రాజు మాట్లాడుతూ, అంబేద్కర్ చౌక్, గాంధీక్, దేవిచంద్ చౌక్, శివాజీ చౌక్‌లో ఉన్న తోపుడు బండ్లను తొలగించి తాత్కాలికంగా గణేశ్ థియేటర్ స్థలంలో కేటాయించడం జరిగిందన్నారు. రెండవ రోజు దుకాణాల ముందు ఉన్న పుట్‌పాత్‌పై వ్యాపారస్తులు సామాగ్రి, షెడ్డు లాంటివి నిర్మించుకున్న వాటిని తొలగించడం జరిగిందన్నారు. అనంతరం డీఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, తొలగించిన తోపుబండ్ల చోట మరెవరు కూడా వ్యాపారం చేయకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య కారణంగా వాటిని తొలగించడం జరిగిందన్నారు. ఇందులో టౌన్ ప్లానింగ్ అధికారి సుమలత, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

భైంసా ఏరియా దవాఖాన పరిశీలన..

భైంసా, మే, 21 : భైంసా ఏరియా దవాఖాన బుధవారం డీసీహెచ్ సురేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏరియా దవాఖానకు వచ్చినట్లు తెలిపారు. ఈ భైంసా ఏరియా దవాఖాన టీవీవీపీ బ్రాండింగ్ పథకం కింద ఎంపికైందని ఇందులో చేపట్టబోయే అభివృద్ధి పనులు పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ కాశీనాథ్ ఉన్నారు.

రైతులు సమీకృత వ్యవసాయంపై మొగ్గు చూపాలి : కలెక్టర్

ముథోల్, మే 21 : రైతులు సమీకృత వ్యవసాయంపై మొగ్గు చూపి ఉన్నత లాభాలను పొందాలని కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం మండలంలోని తరోడా గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రైతు ముక్తార్ ఖాన్ తన వ్యవసాయ క్షేత్రంలో ఒకే చోట ఫారంపండ్, నాడ కంపోస్టు, అజోల్ల, పశువుల పాకను నిర్మించినట్లు తెలిపారు. దీంతో పాటు ఐకేపీలోని శ్రీనిధి ద్వారా రూ. 3 లక్షలతో చేపల పెంపకం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క రైతు తమకున్న వ్యవసాయ క్షేత్రంలో ఫారంపండ్ నిర్మించుకోవాలని సూచించారు. చిన్న సన్న కారు రైతులు సమీకృత వ్యవసాయం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతుకు దీనిపై అవగాహన కల్పించి ఉపాధి హామీని సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. మరిన్ని ఉపాధి హామీలో ఉన్న పనులను రైతులకు పూర్తి స్థాయి లో తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్‌డీవో పీడీ విజయలక్ష్మి, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఎంపీడీవో శివకుమార్, ఏపీవో శిరీష, ఏపీఎం గురుచరణ్ ఉన్నారు.

దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

ఎదులాపురం, మే 21 : రాజీవ్ యువ వికాసం, ఉల్లాస్, బడిబాట, ఓపెన్ స్కూల్‌కు సంబంధించి వివిధ రకాల అంశాలపై కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఐటీడీఏ పీవో, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, ఆర్డీవో, డీఆర్‌డీఏ పీడీ, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఎల్డీమ్ తదితర అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు అంశాలపై ఆరా తీసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు బ్యాంక్ వెరిఫికేషన్‌పై అన్ని మండలాలకు సంబంధించిన దరఖాస్తుల ఎన్ని పూర్తయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఈ స్కీం కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజీని తప్పనిసరి అన్నారు. కేటగిరీల వారీగా ఈ రాయితీ అందుతుందని, రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో కేటగిరీ-1 కింద రూ.50 వేల విలువైన యూనిట్‌కు వంద శాతం రాయితీ ఉంటుందన్నారు. అన్ని మండలాల్లోని బ్యాంకులలో దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నర్సరీల్లో అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీల్లో హై రిస్క్ మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. అనంతరం ఉల్లాస్, ఓపెన్ స్కూల్, బడిబాటపై సమీక్షించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సంబంధిత జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలి

కుంటాల, మే, 21 : రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాదాబైనామా, పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు దారులకు నోటీసులు జారీ చేసి ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్‌లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట వీధి వ్యాపారుల ధర్నా

ఎదులాపురం,మే 21: అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, శివాజీచౌక్‌లో వీధి వ్యాపారం చేసుకునే వారికి అక్కడే చేసుకునేల వెలసుబాటు కల్పించాలని ఎంఐ ఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ కోరారు. వీధి వ్యాపారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వీధి వ్యాపారులు కూడా స్థలం అక్కడే ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ... అంబేద్కర్ క్, గాంధీక్, శివాజీక్‌లో అవసరం లేకుండా పెద్ద పెద్ద డివైడర్లు వేశారన్నారు. దానీ కారణంగా వీధి వ్యాపారులు బయట వ్యాపారం చేసుకోవాల్సి వస్తుందన్నారు. గణేష్ థియేటర్ వద్ద తాత్కలికంగా స్థలం కేటాయించరని తెలిపారు. కానీ అక్కడ వారికి వ్యాపారం జరగదన్నారు. ఓట్ల సమయంలో వీరు నాయకులకు గుర్తుకు వస్తారని, సమస్య వచ్చిన సందర్భంలో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కలెక్టర్ ప్రత్యేక చొరువ తీసుకోని వీరికి న్యాయం చేయాలని కోరారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు జహీర్ రంజానీ, ఖిజర్, పత్తి ముజ్జు, షౌకత్, ఎంఐఎం నాయకులు మహ్మద్ రోహిత్, వీధి వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడి

నార్నూర్, మే 21 : సేంద్రియ ఎరువు వినియోగంతో పంట దిగుబడి పెరుగుతుందని శాస్త్రవేత్త శ్రీధర్ చౌహాన్ రైతులకు సూచించారు. బుధవారం గాదిగూడ మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని,విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేసిన్నప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. పంట మార్పిడితో పంట సాగు పెరుగుతుందన్నారు. అలాగే ఉద్యవన పంటసాగుపై అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ చౌహాన్ విలాష్,ప్రొఫెసర్ రాజేశ్వరి, మౌనిక, పశువైద్యాధికారి వంశీకిరణ్, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ ప్రొగ్రాం అధికారి రాథోడ్ దిలీప్, రైతులు పాల్గొన్నారు.

క్లాప్‌పుల్‌అప్స్‌లో నేవీ అంకుశ్ ప్రపంచ రికార్డు

అంకుశ్‌యాదవ్

భీంపూర్, మే21: మండలంలోని కరంజి(టీ) గ్రామానికి చెందిన కొక్కెరి విలాస్, భూమక్క రైతు దంపతుల కుమారుడు అంకుశ్‌యాదవ్ ప్రస్తుతం విశాఖపట్టణంలో నేవీ మెరైన్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇతను 2022లో 54 సెకండ్లలో 31 క్లాప్‌పుల్‌అప్స్ కొట్టి అపుడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా వ్యక్తి పేరిట ఉండగా అంకుశ్ దానిని బద్దలు కొట్టాడు. అయితే అప్పటినుంచి మూడేళ్లు ఇప్పటివరకు ఈ రికార్డు ఎవరూ అధిగమించలేదు. దీంతో ఇదే రికార్డును తాజాగా వరల్డ్ రికార్డ్ వారు నమోదు చేసుకున్నారు. ఈ విషయాన్ని వరల్డ్ రికార్డ్ వారు ధ్రువీకరించారు. దీనిపై స్థానికంగా కుటుంబీకులు, గ్రామస్తులు బుధవారం హర్షం వ్యక్తంజేశారు.

జొన్న పంటలను కొనుగోలు చేపట్టాలి

ధర్నా చేస్తున్న రైతులు

బేల, మే 21 : బేల సబ్ మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన జొన్న పంటలను కొనుగోలు చేయాలని బేల రైతులు అంతరాష్ట్ర రోడ్డుపై బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పండించిన జొన్న పంటను అమ్ముకోవడానికి మార్కెట్ యార్డుకు తీసుకువాస్తే అధికారులు మాత్రం లోపలికి రానీయకుండా బయటనే ఉంచారన్నారు. మార్కెట్‌కు తీసుకువచ్చిన పంటను మార్కెట్‌లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా చేస్తున్న స్థలానికి బేల ఎస్సై నాగ్‌నాథ్ చేరుకొని రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి మార్కెట్ యార్డులోకి తీసుకుంటారని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించుకున్నారు.

ఇసుక ఫిల్టర్ చేసే బోటు సీజ్

జైనథ్, మే 21 : మండలంలోని సాంగ్వి గ్రామ శివారులో పెన్‌గంగా నది వద్ద ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఉదయం సీఐ డీ సాయినాథ్ ఆధ్వర్యంలో జైనథ్ ఎస్సై గౌతమ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉల్లాస్, పోలీస్ సిబ్బందితో కలిసి పెన్‌గంగా వద్ద ఇసుక ఫిల్టర్ చేసే బోటు సీజ్ చేసి, జైనథ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక రవాణా చేసే అభిలాష్ రెడ్డి, వీడీసీ సభ్యులపై ఇసుక దొంగతనం, పీడీపీపీ యాక్ట్‌ల కింద కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు.

నకిలీలు అమ్మతే చర్యలు

లక్ష్మణచాంద, మే 21: నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మతే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ విద్యాసాగర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేధికలో మండలంలోని వివిధ గ్రామాల ఎరువుల, విత్తన విక్రయ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నకలీ విత్తనాలు అమ్మినట్లతై చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యవసాయాధికారి వసంత్‌రావు, వివిద గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి

ఇచ్చోడ, మే 21 : వర్షకాలం ప్రారంభమయ్యే నేపథ్యంలో నకిలీ విత్తనాలు అరికట్టాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు, టాస్క్ ఫోర్స్ కమిటీ వారు ప్రతి విత్తన డిస్ట్రి బ్యూటర్లపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

ఉపాధ్యాయులు బోధనను మెరుగుపర్చుకోవాలి

నిర్మల్ అర్బన్, మే 21 : ఉపాధ్యాయులు భోదనను మెరుగుపర్చుకోవాలని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఓదేలు కుమార్ అన్నారు. బుదవారం నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. కోర్సు డైరెక్టర్ దశరత్, రమేష్, కిషన్, సుదాకర్, రాజశేఖర్ తదితరులున్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

ముథోల్, మే, 21 : గురుకుల విద్యాలయ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షల్లో మండలంలోని ఆష్టా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపినట్లు మండల విద్యాధికారి రమణా రెడ్డి తెలిపారు. ఈ నెల 10 వ తేదీన నిర్వహించిన తెలంగాణ గురుకుల విద్యాలయ కళాశాల ప్రవేశ పరీక్షల్లో కొత్తం సిద్దుం, రక్షిత్ అనే విద్యార్థులు ప్రతిభను కనబరిచి సీట్లను సాధించారు. దీంతో ఆష్ట ఉన్నత పాఠశాల నుండి గురుకుల ప్రవేశాలకు సీటు సాధించడంతో మండల విద్యాధికారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఏఏపీసీ కమిటీ సభ్యులు అభినందించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

భైంసాటౌన్,మే 21: మండలంలోని పాంగ్రి గ్రామంలో గాదేవార్ ఆడేల్లుకు చెందిన ఆవు విద్యుదాఘాతంతో మృతి చెందింది. గ్రామంలోని ఆలయ సమీపంలో విద్యుత్ స్తంభానికి సమీపంగా వెళ్లడంతో షాక్‌కు గురై మృతి చెందింది. పశువైద్యాధికారి పోస్ట్‌మార్టం చేశారు. ప్రభుత్వం తరుపు నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని బాధితుడు కోరాడు.

కార్మికుల సేవలు వెలకట్టలేనివి

బేల, మే 21 : గ్రామాల్లో పంచాయతీ కార్మికుల సేవలు వేలకట్టలేనివని ఎంపీవో మహేశ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం బేల పంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులకు యూనిఫాం, షూస్, బ్లౌజులు, డ్రెస్ కోడ్‌ను అందజేశారు. గ్రామంలో చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, కారోబారి గజానంద్ ఉన్నారు.

జొన్నల కొనుగోలు నిలిపివేత

బోథ్, మే 21 : బోథ్ మార్కెట్ యార్డులో చేపడుతున్న జొన్నల కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సీఈవో గోలి స్వామి తెలిపారు. వాతావరణ మార్పుతో వర్షం పడే అవకాశం ఉండడంతో గురు, శుక్రవారాల్లో కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి యాథావిధిగా కొనుగోలు ఉంటాయని తెలిపారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

బోథ్, మే 21 : సొనాలోని రుషి ఆశ్రమంలో గోతి రామ్ కిశోర్ త్యాగి బాబా మహారాజ్ బీహార్ నుంచి వచ్చి కొన్ని రోజులుగా ఉంటున్నారు. వడగాల్పులకు తీవ్ర అశ్వస్త చెంది మృతి చెందారు. బుధవారం హిందూ సంప్రదాయం ప్రకారం భక్తులు అంత్యక్రియలు చేశారు. అంతక్రియల్లో గుడాల అనీష్, నవ్వ రాజు, శేఖర్, మహేశ్, బొమ్మేడి సాయి, రాజు, సూరజ్, దశరథ్, కిట్టు, ఆశ్రమం సభ్యులు పాల్గొన్నారు.

పాలపిట్టకు .. జిల్లా కవులు

భీంపూర్, మే21: పాలపిట్ట , వాసా ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన కవితా పోటీల్లో ఉమ్మడి జిల్లా కవులు ప్రతిభ చూపారు. ఫలితాలు బుధవారం వెల్లడించారు. ఆదిలాబాద్‌కు చెందిన బొల్లారం బాబన్న, నల్లగొండ రమేశ్‌ల కవితలు సాధారణ ప్రచురణకు ఎంపికయ్యాయి. దీనిపై కవులు, రచయితలు హర్షం వ్యక్తంజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

బోథ్, మే 21: మండలకేంద్రానికి కసరం ఈశ్వరీకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. నేరడిగొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.22,500 చెక్కును అందజేశారు. వెంకట్ రెడ్డి, ప్రతాప్ పాల్గొన్నారు.

ఏజెన్సీలో సాగు భూముల సర్వే చేపట్టాలి

నార్నూర్,మే21: ఏజెన్సీ ప్రాంతంలో తాతముత్తాల కాలం నుంచి సాగు చేసే భూములకు సర్వే చేపట్టాలని నార్నూర్, భీంపూర్,కోత్తపల్లి(హెచ్), దమ్మనగర్‌కు ఎస్సీ తెగకు చెందిన అన్నదాతలు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్యాంసుందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గేడం నీరంజన్,సంతోష్, జాడే నాగోరావ్, ఎస్సీ రైతులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు.. కాంగ్రెసోళ్లకేనా

ఖానాపూర్ రూరల్, మే 21: పేద ప్రజల కోసం ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెసోళ్లే తీసుకున్నారని గ్రామస్తులు అందోళన చేపట్టారు. ఖానాపూర్ మండలంలోని సత్తనపల్లి గ్రామంలో అర్హులకు ఇండ్లు ఇవ్వాలని కార్యదర్శి ప్రీతికి గ్రామస్తులు వినతిపత్రంను అందజేశారు. ఉన్నత అధికారుల ఇందిరమ్మ ఇండ్ల జాభితను పునఃపరిశీలన చేసి అర్హులకు మాత్రమే ఇండ్లను కేటాయించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా అందోళన కార్యక్రమాలు చేపడ